క్లుప్తంగా

జూదమాడితే చర్యలు

కొత్తపల్లి: సంక్రాంతి పేరుతో కోడి పందేలు, పేకాట, గుండాట వంటి జూదాలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేష్ తెలిపారు. మండలంలో ఉప్పాడ బీచ్ రోడ్డు సెంటర్లో ఆయన ఆధ్వర్యంలో బుధవారం పందేలపై హెచ్చరికలు జారీ చేశారు. గ్రామాల్లో మైకు ద్వారా పోలీస్ సిబ్బందితో ప్రచారాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు.

రేపు అత్యవసర, ప్రత్యేక సమావేశాలు

సామర్లకోట: మున్సిపల్ అత్యవసర, ప్రత్యేక సమావేశాలను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో వాయిదా పడిన నాలుగు అంశాలతో అత్యవసర సమావేశం ఉంటుందన్నారు. అనంతరం ప్రత్యేక సమావేశంలో 2024-26 ఆర్థిక సంవత్సరాల అంచనా బడ్జెట్లపై చర్చ ఉంటుందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ నేత గంగరాజు మృతి



పిఠాపురం: పట్టణానికి చెందిన తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, దళిత నేత, జిల్లా మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెట్ల గంగరాజు బుధవారం మధ్యాహ్నం కన్నుమూశారు. కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. గంగరాజు మృతికి కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ కార్యదర్శి మేడిది వెంకట శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు. మాజీ కేంద్రమంత్రి ఎంఎం పళ్లంరాజు గంగరాజు కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సంతాపం ప్రకటించారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చిలకపాటి



కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకుంటున్న సుదర్శనం

పెద్దాపురం: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా మండలంలోని వాలుతిమ్మాపురం గ్రామానికి చెందిన చిలకపాటి సుదర్శనం నియమితులైనట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తుమ్మల దొరబాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పళ్లంరాజు నుంచి నియమాక పత్రాన్ని అందుకున్నారు.

శ్రీదేవి మృతికి సంతాపం

సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చు శ్రీదేవి మృతికి పట్ల కాంగ్రెస్ పార్టీ సంతాపం వ్యక్తం చేసింది. ఆమె మృతి పట్ల కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు, మాజీ ఎమ్మెల్యే పంతం గాంధీమోహన్, నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మల దొరబాబు తదితరులు సంతాపం తెలిపారు.

నేడు విగ్రహావిష్కరణ

తుని రూరల్: వెలమ కొత్తూరులో తాండ్రపాపారాయుడు విగ్రహాన్ని గురువారం ఆవిష్కరిస్తున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఉదయం పది గంటలకు బొబ్బిలి శాసన సభ్యులు, బొబ్బిలి రాజు వంశీయులు ఆర్వీఎస్కేకే రంగారావు (బేబినాయన) తాండ్రపాపారాయుడు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్సీ డాక్టర్	92466 90633

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్థక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్కో ఏఈ	94408 12634
ట్రాన్స్కో ఏఈ రూరల్	94408 12686

లక్షల వ్యయం.. నెరవేరని లక్ష్యం..

- నిరుపయోగంగా సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



కాండ్రకోటలో నిరుపయోగంగా ఉన్న సంపద తయారీ కేంద్రం



చినబ్రహ్మదేవంలో నిరుపయోగంగా ఉన్న నాడెప్ కంపోస్టు తొట్లు

పెద్దాపురం: సేంద్రియ సాగు విధానాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్టు ఎరువుల తొట్లు నిరుపయోగంగా ఉన్నాయి. వీటి నిర్మాణానికి రూ.లక్షలు ఖర్చు చేసినా వాటిపై అవగాహన కల్పించేవారు లేక, పర్యవేక్షణ లేక వృథాగా పడి ఉన్నాయి.

నాడెప్ కంపోస్ట్ పిట్ అంటే ఎన్డి పండరి పాండే కనిపెట్టిన విధానంలో కంపోస్ట్ ఎరువు తయారు చేయడానికి ఉద్దేశించిన నిర్మాణం. ప్రజల జీవన శైలి సేంద్రియ సాగు వైపు మరలుతున్న తరుణంలో ఈ నాడెప్ యూనిట్ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. కంపోస్టు మెన్యూర్ అనే ప్రాజెక్టు పేరుతో ఒక్కొక్క నాడెప్ కంపోస్టు పిట్కు రూ. 10,523 వంతున ఉపాధి నిధులు కేటాయించింది.

అతీగతీలేని సంపద తయారీ కేంద్రాలు: నియోజకవర్గంలో 41 గ్రామాల్లో, పెద్దాపురం మండలంలో 23 గ్రామాలకు 19, సామర్లకోట మండలలో 18 గ్రామాలకు 15 సంపద తయారీ కేంద్రాలు ఉన్నాయి. మిగిలిన గ్రామాల్లో ఉన్నా నిరుపయోగంగా ఉన్నాయి. నియోజకవర్గంలో అతి పెద్ద మేజర్ పంచాయతీలు జి.రాగంపేట, అచ్చంపేట, ఉండూరు, వేట్లపాలెం, మేడపాడులో సంపద తయారీ కేంద్రాలను మోడల్గా చూపిస్తున్నప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయి.

అవగాహన కరువు

పంట పొలాల్లో, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల వద్ద ఎక్కడికక్కడ నాడెప్ పిట్లను నిర్మించారు కానీ వాటి వినియోగంపై అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. కాగా వీటి నిర్మాణం వల్ల రైతుల కంటే వాటిని నిర్మించిన నాయకులకే ఎక్కువ ప్రయోజనం చేకూరిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

సేంద్రియ ఎరువులు వాడాలి



ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులు సేంద్రియ సాగుపై దృష్టి సారించాలి. ఎరువుల కొనుగోలుకు రైతులు ప్రయాస పడకుండా అందుబాటులోని పంచాయతీ పరిధిలో ఉన్న సేంద్రియ ఎరువును కొనుగోలు చేసుకోవచ్చు. రైతు భరోసా కేంద్రాల్లో సంపద తయారీలో ఉన్న సేంద్రియ ఎరువు విక్రయాలపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. – **సంజయ్కుమార్**, వ్యవసాయాధికారి పెద్దాపురం

సంపద తయారీ కేంద్రాల అభివృద్ధికి చర్యలు



మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న సంపద తయారీ కేంద్రాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. నాలుగైదు గ్రామాల్లో స్థలం కొరత వల్ల కేంద్రాలు లేవు. అక్కడ కూడా తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రస్తుతం వినియోగంలో లేని అన్ని సంపద తయారీ కేంద్రాలు వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటాం. – **శ్రీలలిత**, ఎంపీడీఓ, పెద్దాపురం

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

- జిల్లా పీడీ సత్యనారాయణ



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న హౌసింగ్ పీడీ సత్యనారాయణ

పెద్దాపురం: జిల్లా వ్యాప్తంగా ఆయా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ జిల్లా పీడీ సత్యనారాయణ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ స్థాయి గృహ నిర్మాణ, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో నియోజకవర్గ స్థాయి సమీక్ష చేశారు. పెద్దాపురం ఇన్చార్జి డీఈ సువర్ణరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీడీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సొంతింటి నెరవేర్చాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉంటుందన్నారు. ప్రతి పట్టణ, గ్రామీణ స్థాయిలో నిర్మాణ దశలో ఉన్న గృహ నిర్మాణాల కట్టడాలను మరింత వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సాహించాలన్నారు. అనంతరం పలు అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కరక హిమ మహేశ్వరి, సామర్లకోట, పెద్దాపురం మండలాల గృహ నిర్మాణ శాఖ ఏఈలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మామిడి రైతులు జాగ్రత్తలు పాటించాలి

- ఉద్యానశాఖాధికారి శైలజ



దుర్గాడలో మామిడి తోటలను పరిశీలిస్తున్న పిఠాపురం ఉద్యానశాఖాధికారి శైలజ

పిఠాపురం: ఈ ఏడాది మామిడి పంట పూత దశకు చేరుకోవడంతో మామిడి రైతులు జాగ్రత్తలు పాటించాలని పిఠాపురం ఉద్యానశాఖాధికారి కె.సత్య శైలజ సూచించారు. ఆమె బుధవారం గొల్లప్రోలు మండలం దుర్గాడలో మామిడి రైతులతో నిర్వహించిన అవగాహనా సదస్సులో జాగ్రత్తలు వివరించారు. సస్య రక్షణతో మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రస్తుతం మంచు ప్రభావం ఎక్కువగా ఉండడంతో పూత ఆశించిన రీతిలో రాక పోతే జనవరి 20వ తేదీ లోపు 2.5 మిల్లీ లీటర్ల ప్లానోఫిక్స్ 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. మంచు ప్రభావం ఎక్కువగా ఉండి పూత దెబ్బ తింటుంటే వెంటనే ఉద్యాన శాఖ సిబ్బందిని సంప్రదించాలని ఆమె సూచించారు. ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మంచి దిగుబడులు సాధించడానికి రైతులు కృషి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు. అనంతరం ఆమె దుర్గాడ పరిధిలోని మామిడి తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలిచ్చారు.

నగర సంకీర్తనతో తిరుపతికి పయనం



నగర సంకీర్తన చేస్తూ సామర్లకోట నుంచి తిరుపతి వెళ్లిన భక్తులు

సామర్లకోట: స్థానిక విఘ్నేశ్వర థియేటర్ వద్ద ఉన్న వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన భక్త కమిటీ సభ్యులు నగర సంకీర్తన చేస్తూ బుధవారం తెల్లవారు జామున జి.రాగంపేట మీదుగా పెద్దాపురం మండలం తిరుపతి గ్రామానికి చేరుకుని శృంగార వల్లభస్వామిని దర్శించు కున్నారు. ఆలయ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ధనుర్మాసం ప్రారంభం నుంచి సామర్లకోటలో ప్రతి వార్డులోను నగర సంకీర్తన నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా నమ్మి శ్రీనివాసు, మార్ల రాంబాబు, బొట్ట సోమేశ్వరరావు తదితరుల ఆధ్వర్యంలో తిరుపతికి చేరుకున్నారు. నగర సంకీర్తన సందర్భం ట్రాఫిక్కు అంతరాయం లేకుండా సహకరంచిన పోలీసులకు, ఆయా గ్రామ ప్రజలకు ఆలయ కమిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

విశ్వ బ్రాహ్మణ మహిళలకు ముగ్గుల పోటీలు

సామర్లకోట: పట్టణ పరిధిలోని విశ్వబ్రాహ్మణ మహిళలకు 13వ తేదీన ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘ ప్రతినిధి కొరుకొండ ఆనంద్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ మహిళలు వారి ఇళ్ల వద్ద ఈనెల 13వ తేది ఉదయం ముగ్గులు వేయాల్సి ఉంటుదన్నారు. ఈ మేరకు పోటీల్లో పాల్గొనే వారు ఈనెల 11వ తేదీ లోపు 93986 82819 నంబర్కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి ఇళ్లకు న్యాయ నిర్ణేతలు వచ్చి ఫొటోలు తీసుకుని విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతలతో పాటు పోటీలో పాల్గొన్న వారందరికి చిరు కానుకలు అందజేస్తామని చెప్పారు. పాత సామర్లకోటలోని చంద్రశేఖరస్వామి ఆలయం ఉన్న శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘ కార్యాలయం వద్ద 13వ తేదీ సాయంత్రం బహుమతులు అందజేస్తామని పోటీలో పాల్గొన్న మహిళలు అందరూ హాజరు కావాలన్నారు. విజేతల ఎంపికలో కమిటీదే తుది నిర్ణయమని చెప్పారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తం

కొత్తపల్లి: ప్రతి ఒక్కరికి సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరమని పీహెచ్సీ వైద్యాధికారి సౌజన్య అన్నారు. మండలంలోని రమణక్కపేటలో సీజనల్ వ్యాధులపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సీజన్లో జ్వరం, వాంతులు, విరేచనాలు ఎక్కువగా సోకుతాయని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సౌజన్య తెలిపారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని, ఆహార పదార్థాలను వేడిగా తినాలని సూచించారు.

సంక్రాంతికి వస్తానని చావుకబురంపింది!

- తమ్ముడికి పుట్టినరోజు విషెస్ చెప్తానంది
- అంతలోనే తలనొప్పితో మృతి చెందినట్టు ఫోన్ సందేశం ఇచ్చింది
- విజయవాడలో ఉప్పాడ విద్యార్థిని మృతి
- గ్రామంలో విషాద ఛాయలు



విలపిస్తున్న మృతురాలి తల్లి గోవిందమ్మ




దుర్గాభవాని

పిఠాపురం: తమ్ముడికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి ఫోన్ చేస్తుందనుకుని ఎదురుచూస్తున్న తరుణంలో తన కూతురి మరణ వార్త వినాల్సి వచ్చిందే అని ఆ తల్లి రోదనకు అంతు లేకుండా పోయింది. కొత్తపల్లి మండలం ఉప్పాడకు చెందిన రామిశెట్టి యోగి వేమన, గోవిందమ్మ దంపతుల పెద్ద కుమార్తె దుర్గాభవాని (17) విజయవాడ శ్రీచైతన్య సరస్వతి కాలేజీలో నీట్ శిక్షణ తీసుకుంటోంది. బుధవారం ఆమె అనుమానాస్పదంగా మృతి చెందిందన్న వార్త గ్రామంలో విషాదాన్ని నింపింది. చేపల వేటే జీవనాధారంగా వేమన ఆ కుటుంబాన్ని పోషిస్తూ కుమార్తెను, ముగ్గురు కుమారులను చదివిస్తున్నాడు. ఎనిమిది నెలలుగా నీట్ శిక్షణ పొందుతున్న దుర్గాభవాని గత సోమవారం తల్లి గోవిందమ్మకు ఫోన్ చేసి పదో తేదీన సంక్రాంతి సెలవులకు వస్తానని చెప్పడంతో పాటు, 8వ తేదీన తమ్ముడికి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్తానులే అని ఫోన్ పెట్టేసింది. మంగళవారం రాత్రి దుర్గాభవాని అస్వస్థతకు గురైందని, తల నొప్పిగా ఉంటే జండుబామ్ రాసి పడుకోబెట్టామని కాలేజీ నుంచి ఫోన్ వచ్చింది. ఉదయాన్నే వచ్చి తీసుకెళ్లి పోతామంటు చెప్పినట్లు ఆమె కుటుంబీకులు తెలిపారు. బుధవారం ఉదయం ఫోన్ కాల్ వస్తే తమ్ముడికి శుభాకాంక్షలు చెప్పడానికి దుర్గాభవాని ఫోన్చేసి ఉంటుందనుకుంటుండగా అవతలి నుంచి 'మీ అమ్మాయి చనిపోయిందని' వినిపించడంతో ఆ కుటుంబం తల్లడిల్లిపోయింది. గత వారమే ఫీజు రూ 70 వేలు చెల్లించామని, పెద్ద చదువులు చదివి రాజులా చూసుకుంటానని చెప్పిన కూతురు ఇక లేదన్న చేదు నిజాన్ని ఆ తండ్రి నమ్మలేకపోతున్నాడు. రెండు రోజుల్లో అక్క వస్తుందని తనతో ఆడుకుంటుందని సంతోషపడిపోతున్న తమ్ముళ్లు ఆ వార్తతో కన్నీరుమున్నీరవుతున్న తీరు స్థానికులను కలచివేసింది. పుట్టినప్పటి నుంచి ఏ రోగం లేదని, ఎప్పుడు ఆస్పత్రికి కూడా వెళ్ల లేదని, అలాంటిది తల నొప్పికే ఎలా మృతి చెందిందా అంటూ కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. తన కూతురిని కాలేజీ యాజమాన్యమే పొట్టన పెట్టుకుందని వారు ఆరోపిస్తున్నారు.

చలిలో గిలి!

- ఇళ్లూ, గూళ్లను వదలి రాలేని జీవరాశి
- పెరిగిన చలి తీవ్రత, తగ్గిన ఉష్ణోగ్రతలు
- బారెడు పొద్దెక్కినా తగ్గని వణుకు
- తప్పని పరిస్థితిలో పనులకు కూలీలు



రహదారిని కమ్ముకున్న మంచు తెరలు



గ్రామాల్లో విక్రయానికి సిద్ధంచేసిన ఉన్ని దుస్తులు

పిఠాపురం: తెల్లవారుజామున గ్రామాల్లో వినిపించాల్సిన పక్షులు, జంతువుల గొంతులు కూనిరాగాలు తీస్తున్నాయి.. చలికి భయపడి కూతలు, అరుపులు కూజితాలు, భీకరంగా కాకుండా మూలగుల్లా వినిపిస్తున్నాయి. పగలైనా రాత్రైనా ఒకటే చలి. బారెడు పొద్దెక్కినా సూరీడు మంచుపొరలను చీల్చుకు రావడానికి నానా తంటాలు పడుతున్నాడు. దీంతో సరైన ఉష్ణ, సమశీతోష్ణ పరిస్థితులు లేక చలికి మనుషులతో పాటు జీవులన్నీ ముడంకె వేసి ముసుగుతన్నేస్తున్నాయి. ఎంతటి ఆరోగ్యవంతులైనా ఈ చలిలో జాగ్రత్తలు తీసుకోక పోతే ప్రాణాంతక వ్యాధుల బారిన పడక తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. తెల్లవారుజామున విధులు నిర్వర్తించాల్సిన కార్మికులు ఎముకలు కొరికే చలిలో బతుకుజీవుడా అనుకుంటూ లేచి పనులకు వెళ్తున్నారు. ఇదే అదనుగా ఎవరి వ్యాపారం వారిదన్నట్లు ఉన్ని దుస్తుల విక్రయాలు అమాంతం పెరిగిపోయాయి. గ్రామాల్లో ఎక్కడ చూసినా నెగళ్లు కనిపిస్తున్నాయి. వ్యవసాయదారులు, వ్యాపారులు, కార్మికులు, ఉద్యోగులు ఇలా ఒకరేంటి అందరు చలి నుంచి రక్షణ కోసం ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. రక్షణ లేనిదే బయటకు అడుగు పెట్టలేకపోతున్నారు.

పడిపోతున్న ఉష్ణోగ్రతలు

కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. పగటి పూట ఎండ సమయంలో సైతం 24 నుంచి 26 డిగ్రీలు ఉంటున్న ఉష్ణోగ్రతలు రాత్రి సమయంలో 18 డిగ్రీలకు పడిపోతున్నాయి. తీర ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మరింత పడిపోతుండడంతో చలి తీవ్రత పెరిగిపోతోంది.

ఊపందుకున్న ఉన్ని దుస్తుల విక్రయాలు

చలికాలం వచ్చిందటే ఉన్ని దుస్తులకు గిరాకీ పెరుగుతుంది. చలి నుంచి తమను తాము రక్షించుకోడానికి వాడే ఉన్ని దుస్తుల విక్రయాలు ఊపందుకున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులు ఉన్ని దుస్తులను విక్రయిస్తుంటారు. చలి నుంచి రక్షించుకోడానికి ఎక్కువగా ఈ దుస్తులను వినయోగించడంతో వీటి విక్రయాలు ఎక్కువగా ఉంటాయి. ఇప్పటికే పిఠాపురంలో ముందెప్పుడు లేనట్టుగా ఎక్కువ దుకాణాలు వెలిసాయి. కొనుగోలు దారులు సైతం అంతే స్థాయిలో పెరిగినట్టు వ్యాపారులు చెబుతున్నారు. గతంలో అయితే ఇతర ప్రాంతాలకు వెళ్లి కొని తెచ్చుకోవాల్సి వచ్చేదని ఇప్పుడు అందుబాటులో విక్రయిస్తుండడంతో కష్టం తప్పిందంటున్నారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగుళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగుళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకుళం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55